ఉప్పొంగిన అభిమానం

మార్కెట్‌రోడ్డులోని వేంకటేశ్వర ఆలయంలో పూజల అనంతరం అల్పాహారం వితరణ చేస్తున్న మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్వీ నాయకులు

- జిల్లా వ్యాప్తంగా పండుగలా మాజీ ఎంపీ వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు
- కేకులు కోసి సంబురాలు జరుపుకొన్న బీఆర్ఎస్ శ్రేణులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు

కార్పొరేషన్/ తెలంగాణచౌక్/మానకొండూర్/ కొత్తపల్లి/ శంకరపట్నం, తిమ్మాపూర్/ గంగాధర/ రామడుగు/ గన్నేరువరం/ చొప్పదండి, జూలై 22: కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ హోదా తెచ్చి నగరాభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అని, రాష్ట్ర, జిల్లా అభివృద్ధిలోనూ ఆయన ముఖ్య భూమిక పోషించారని బీఆర్ఎస్ నాయకులు కొనియాడారు. సోమవారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పండుగలా నిర్వహించారు.

నగరంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు హాజరై భారీ కేకును కట్ చేశారు. స్వీట్లు, మొక్కలు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా వినోద్‌కుమార్ తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో చెరగని ముద్ర వేశారన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, గందె మాధవి, నాయకుడు రాజు పాల్గొన్నారు.

నగర మేయర్ క్యాంపు కార్యాలయంలో యాదగిరి సునీల్‌రావు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. బీఆర్ఎస్ నాయకులు అనిల్, నాగ రాజు, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. నాయకులు రాజు, శ్రావణ్, ఆరె రవి గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు జక్కుల నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక చెన్నాడి హాస్పిటల్‌లో 30 మంది యువకులు తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం చేశారు. దీనికి హాజరైన వినోద్ కుమార్ కుమారుడు డాక్టర్ ప్రతీక్ మాట్లాడుతూ, గతంలో వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం ప్రతిమలో ప్రత్యేకంగా వార్డ్ ఏర్పాటు చేశారన్నారు. మంచిర్యాల చౌరస్తాలోని హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతిమ స్టడీ సర్కిల్‌లో కేక్ కట్ చేసి, విద్యార్థులకు కుర్చీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వాల రమణారావు, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, ప్రతిమ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బోయినపల్లి ప్రతీక్, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మైకేల్ శ్రీను, మాజీ ఎంపీపీ రజిని, రేణుక, కరై పావని, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ నందేల్లి ప్రకాశ్ ఆధ్వర్యంలో రేకుర్తిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో హస్తపురం నర్సయ్య, రాచకొండ నరేశ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ నయీం ఆధ్వర్యంలో స్థానిక కరీముల్లా షా దర్గాలో పూలు, చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నాయకులు మీర్ శౌకత్ అలీ, ఎండీ ఇమ్రాన్, ఎండీ హారున్, దాసు వసంత రావు, శ్రీనివాస్, తగ్గేర్, వహీద్ పాల్గొన్నారు.

కులసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, జీఎస్ ఆనంద్, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్ కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పిట్టల మధు, పడాల సతీశ్‌గౌడ్, శాతరాజు యాదగిరి, రెడ్డి సంపత్‌రెడ్డి, పిండి సందీప్, బొల్లం అనిల్ పాల్గొన్నారు.

కొత్తపల్లి మండలం చింతకుంటలో భారీ కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు, నాయకులు, ప్రజాప్రతినిధులు సంబోజు లత, శ్రీకాంత్ నాయక్, గజ్జల సాగర్, చిట్టిపెల్లి నరేందర్, మహేశ్ గౌడ్, సద్దాం, సాజిత్, అన్వర్, మల్లేశం పాల్గొన్నారు.

శంకరపట్నం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మెట్‌పల్లి సింగిల్ విండో చైర్మన్ పొద్దుటూరి సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు పల్లె సంజీవరెడ్డి, దాసారపు భద్రయ్య, మాజీ ఎంపీటీసీలు గాండ్ల తిరుపతయ్య, వావిలాల రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోరె శ్రీనివాస్, గుర్రం శ్రీకాంత్, హనుమంతు, బొజ్జ రవి, బోడ సుధాకర్, సుభాష్‌రెడ్డి, గొడిశాల తిరుపతి, బూర్ల మొగిలి పాల్గొన్నారు.

తిమ్మాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, నాయకులు ఉల్లెంగుల ఏకానందం, గుజ్జుల ప్రణీత్‌రెడ్డి, పొన్నం అనిల్‌గౌడ్, సంగుపట్ల మల్లేశం, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, గడ్డి రమేశ్, బాలస్వామి పాల్గొన్నారు.

గంగాధర, మండలం మధురానగర్ చౌరస్తాలో కేక్‌కట్ చేశారు. అనంతరం ప్రముఖ పర్యాటక కేంద్రం బొమ్మలమ్మగుట్ట వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకులు కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దమోదర్, దూలం శంకర్‌గౌడ్, ఆకుల శంకరయ్య, ముక్కెర మల్లేశం, వడ్లూరి ఆదిమల్లు, జోగు లక్ష్మీరాజం, దోమకొండ మల్లయ్య పాల్గొన్నారు.

రామడుగు మండలం గోపాల్‌రావుపేట బస్టాండ్ కూడలిలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్‌చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. నాయకులు పూడూరి మల్లేశం, వేల్పుల హరికృష్ణ, ఎడవెల్లి పాపిరెడ్డి, రేండ్ల మల్లేశం, పురాణం రమేశ్, కల్లెం తిరుపతి, దాసరి భాస్కర్, పైండ్ల మధు, పైండ్ల తిరుపతి, ఇందుర్తి మల్లయ్య, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వృద్ధులు, ప్రజలకు పండ్లు పంచారు. నాయకులు న్యాత సుధాకర్, గుడేల్లి ఆంజనేయులు, చింతల రవి, మీసాల ప్రభాకర్, బోయిని కుమార్, గొల్లపల్లి రవి, బూర శ్రీనివాస్, ర్యాగటి వీరయ్య, బండి తిరుపతి, సాయి కుమార్, శంకర్, భగవాన్ రెడ్డి, రాములు, సమ్మెట అనిల్, ఈదయ్య పాల్గొన్నారు.

చొప్పదండి పట్టణంలోని 2వ వార్డు కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువజన విభాగం నాయకులు బందరపు అజయ్ కుమార్ గౌడ్, దండే కృష్ణ, సిరిపురం మల్లేశం, సిరిపురం సత్యం, ఆనందం, వెంకటేశ్, శంకరయ్య, సేపెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ లాజిస్టిక్ మేనేజర్‌గా రామారావు

తెలంగాణచౌక్, జూలై 22: ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ లాజిస్టిక్ మేనేజర్‌గా రామారావు బస్టాండ్ ఆవరణలో గల లాజిస్టిక్ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే స్థానంలో పని చేసిన సదాశివ కరీంనగర్ రీజియన్ వర్క్‌షాపు టైర్ ఇన్‌చార్జిగా బదిలీ అయ్యారు. బాధ్యతలను స్వీకరించిన అనంతరం రామారావు ఆర్ఎం కార్యాలయంలో ఆర్ఎం సుచరితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ రీజినల్ లాజిస్టిక్ సెల్స్ లీడర్ రాజు ఉన్నారు.

ఘనంగా దాశరథి శత జయంతి

కమాన్‌చౌరస్తా, జూలై 22 : దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకలను భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ బీ రమణారావు, కరస్పాండెంట్ బీ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ మోనికా రాయ్ ఆధ్వర్యంలో దాశరథి చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఇక్కడ ఉపాధ్యాయినులు పద్మ, కళ్యాణి, విద్యార్థులు ఉన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

హుజూరాబాద్ రూరల్/ కరీంనగర్ రూరల్/ చిగురుమామిడి, జూలై 22: కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి ఎన్నికల సభలో ఇచ్చిన హామీ మేరకు బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హుజూరాబాద్, చిగురుమామిడి, కరీంనగర్ రూరల్ మండల తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. సీఎం రేవంత్ వెంటనే బీసీ డిక్లరేషన్ అమలు చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వైట్ ప్లేట్ వాహన యజమానులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్, జూలై 22 : నిబంధనలకు విరుద్ధంగా అద్దెకు తిప్పుతున్న వైట్ ప్లేట్ వాహన యజమానులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పలు ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రైవేట్ రంగాల్లో కూడా ఎల్లో ప్లేట్‌కు బదులు వైట్ ప్లేట్ వాహనాలనే అద్దెకు వినియోగిస్తున్నారని, దీంతో ఆర్టీసీకి కూడా తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్లికాని శ్రీనివాస్, అధ్యక్షుడు పున్నం రవి, టాక్సీ డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Bhupal Reddy Kalvala, S/o: Raji Reddy, Age: 38 years; Occ: Business, R/o: H.No. 1-87/12, Mirzampeta village Kalwasrirampur mandal of Peddapally dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

In Mothukulagudem H/o: Jammikunta village and mandal (Municipality limits), the survey number 704/C, a vacant house plot to an extent of 121.00 Square yards its equivalent to an extent of 101.15 Square meters, within the boundaries bounded on:

North: Plot of Gatta Vinay.
South: Plot Yebushi Mondaiah.
East: 12 feets width Road,
West: Plot of Ponaganti Sudharshen,
Is situated Jammikunta village and municipality limits & mandal of Karimnagar dist
Date: 22-07-2024

Sd/- **G.LAXMANA MURTHY**
Advocate, Huzurabad
Cell: 9440369866

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Ponaganti Thirupathi, S/o; Adi Reddy, Age: 47 years, Occ: Business, R/o: H.No. 16-2-34/C, Mothukulagudem H/o: Jammikunta village and mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Jammikunta village and mandal (Municipality limits), a RCC slab house bearing number 2-5-120, total to an extent of 133.33 Square yards its equivalent to an extent of 111.46 Square meters, in which a constructed RCC slab house was to an extent of 764.54 Square feets, and open place to an extent of 48.38 Square yards, within the boundaries bounded on:

North: House of Linga Reddy vide H.No. 2-5-121.
South: House of Anil Kumar vide H.No. 2-5-119.
East: 33 feets width Municipality Road,
West: House of Ananda Reddy.
Is situated Jammikunta village and municipality limits & mandal of Karimnagar dist
Date: 22-07-2024

Sd/- **G.LAXMANA MURTHY**
Advocate, Huzurabad
Cell: 9440369866

మండల పరిషత్ పార్టీ కార్యాలయమా?

- పార్టీ ప్రతినిధులను వేదికపైకి ఎలా ఆహ్వానిస్తారు
- ప్రొటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- బీజేపీ మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్

శంకరపట్నం, జూలై 22: ప్రొటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని బీజేపీ మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను వేదిక పైకి ఆహ్వానించడంపై బీజేపీ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ నాయకులతో కలిసి మాట్లాడుతూ, మండల పరిషత్ కార్యాలయం ప్రభుత్వ కార్యాలయమా.. లేదా పార్టీ కార్యాలయమా.. అధికారులు వివరణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో పార్టీ వ్యక్తులకు ఎలా స్థానం కల్పిస్తారని ప్రశ్నించారు. మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలకడం మానుకోవాలని హితవు పలికారు. దీనిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పునరావృతం అయితే తమ పార్టీ చూస్తూ ఊరుకోదని తేల్చి చెప్పారు. ప్రొటోకాల్ ఉల్లంఘనలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు అనిల్ వెల్లడించారు.

బాల కార్మికుడితో పనిచేయిస్తున్న వ్యక్తిపై కేసు

గంగాధర, జూలై 22 : ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా మధురానగర్ చౌరస్తాలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధురానగర్‌లో రాజస్థాన్ రాష్ట్రం నలియాకేదాకు చెందిన సురేశ్ చంద్ర గజ్జర్ అనే వ్యక్తి అదే రాష్ట్రానికి చెందిన బాల కార్మికుడితో పని చేయిస్తున్నట్లుగా గుర్తించారు. కాగా, గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సురేశ్ గజ్జర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌రెడ్డి తెలిపారు. బాలకార్మికులతో పని చేయిస్తే చర్యలు తప్పవని కరీంనగర్ లేబర్ ఆఫీసర్ గుండేటి చక్రధర్‌రెడ్డి హెచ్చరించారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ మానేరుకు అవార్డు

ట్రోఫీ అందజేస్తున్న గవర్నర్ వెంకటేశ్వర్‌రావు, కౌన్సిల్ చైర్మన్ రాజిరెడ్డి

విద్యానగర్, జూలై 22 : లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ మానేరుకు 320జీ, మల్టీపుల్ విభాగంలో బెస్ట్ మెంబర్‌షిప్ గ్రోత్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా కరీంనగర్‌లోని కొండా సత్యలక్ష్మి కన్వెన్షన్‌లో ఆదివారం రాత్రి ఏర్పాటుచేసిన సేవకు సత్కారం కార్యక్రమంలో ప్రస్తుత 320జీ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు, మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి ట్రోఫీ అందజేశారు. అలాగే బెస్ట్ ప్రెసిడెంట్‌గా గుండా రాజశేఖర్, బెస్ట్ సెక్రటరీగా వరాల జగన్, బెస్ట్ ట్రెజరర్‌గా మహమ్మద్ అక్బర్‌కు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో వీడీజీ-1 లయన్ సింహరాజు కోదండరాములు, వీడీజీ-2 లయన్ మొర భద్రేశం, మైక్రో క్యాబినెట్ మెంబర్లు పాల్గొన్నారు.

బొమ్మలమ్మగుట్ట వద్ద చెట్ల తీర్థం

గంగాధర, జూలై 22 : కురిక్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రముఖ పర్యాటక కేంద్రం బొమ్మలమ్మగుట్ట వద్ద కరీంనగర్ ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంతో సోమవారం చెట్ల తీర్థం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్టు వద్ద అసోసియేషన్ సభ్యులు మొక్కలు నాటారు. వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ మేచినేని నవీన్‌రావు, అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఆర్ఎస్ నంద, అధ్యక్షులు దూడం శ్రీనివాస్, ముమ్మాడి బ్రహ్మచారి, పోతు సత్యం, సభ్యులు పాల్గొన్నారు.

పెరుగుతున్న కుక్క కాటు బాధితులు

విద్యానగర్, జూలై 22: జిల్లాలో కుక్కల దాడిలో గాయపడి చాలామంది దవాఖానాపాలవుతున్నారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో మే నెలలో 337 మందికి, జూన్‌లో 312 మందికి, జూలైలో ఇప్పటివరకు 233 మందికి వ్యాక్సిన్ ఇచ్చినట్లు జీజీహెచ్ కరీంనగర్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. దవాఖానాలో కుక్క, పాము కాటుకు పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

గాంధీజీ జన్మ స్థలాన్ని సందర్శించిన వినోద్ కుమార్



పోరుబందర్‌లో మాజీ ఎంపీ వినోద్ కుమార్ దంపతులు

కార్పొరేషన్, జూలై 22 : గుజరాత్‌లోని పోరుబందర్‌లో గల గాంధీజీ స్వస్థలాన్ని తన పుట్టినరోజు సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం గుజరాత్ పర్యటనలో ఉన్న వినోద్ కుమార్ తన సతీమణితో కలిసి సోమనాథ్, ద్వారకా ఆలయాలను సందర్శించారు. అలాగే గాంధీజీ పుట్టిన స్థలాన్ని కూడా సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ సోమనాథుడిని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు.

19వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్

కార్పొరేషన్, జూలై 22: నగరంలోని 19వ డివిజన్ పరిధిలోని రేకుర్తి ప్రాంతంలో సోమవారం నగర కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యటించారు. స్థానిక సమస్యలను పరిశీలించారు. పలు కాలనీల్లో మురుగు నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ ఎదుర్ల రాజశేఖర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా, మురుగు నీటిని తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

నేడు, రేపు నీటి సరఫరాలో అంతరాయం

కార్పొరేషన్, జూలై 22: నగరంలో లో లెవల్ పరిధిలోని మార్కెట్ రిజర్వాయర్‌కు సంబంధించిన సిక్కువాడ, బోయవాడలో ఉన్న పైపులైన్ మరమ్మతు పనులు జరుగుతున్నందున నగరంలోని పలు ప్రాంతాలకు ఈ నెల 23, 24 తేదీల్లో నీటి సరఫరా నిలిపివేస్తున్నామని ఇంజినీరింగ్ అధికారి మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రిజర్వాయర్ పరిధిలోని 6, 9, 26, 28, 29, 30, 31, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 52, 53 డివిజన్లలో నీటి సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

విద్యుత్ ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు

ముకరంపుర, జూలై 22: కరీంనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణిలో వినియోగదారుల నుంచి ఎనిమిది ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. తక్షణ పరిష్కారం కోసం ఫిర్యాదులను సంబంధిత సెక్షన్ కార్యాలయాలకు పంపించినట్లు పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయానికి ఒకటి, టౌన్ డివిజన్‌కు 6, హుజూరాబాద్ డివిజన్‌లో ఒక ఫిర్యాదును వినియోగదారుల నుంచి స్వీకరించినట్లు ఎస్ఈ వివరించారు. కార్యక్రమంలో డీఈ టెక్నికల్ పీ విజేందర్ రెడ్డి, ఏడీఈ స్వప్న, ఏఈ సురేశ్ కుమార్, ఎస్ఏవో రాజేశం తదితరులు పాల్గొన్నారు.

మెదడు వ్యాధులతోనే మరణాలు ఎక్కువ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అన్నం హరికృష్ణ

విద్యానగర్ జూలై 22 : ప్రపంచంలో అధిక మరణాలు మెదడు సంబంధిత వ్యాధులతో సంభవిస్తున్నాయని అపోలో రీచ్ హాస్పిటల్స్ ప్రముఖ న్యూరాలజిస్ట్ అన్నం హరికృష్ణ తెలిపారు. సోమవారం కరీంనగర్‌లోని అపోలో రీచ్ హాస్పిటల్‌లో వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజూ ఎనిమిది గంటల నిద్ర, యోగ, ధ్యాన సాధన, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. శరీర బరువును అదుపులో ఉంచుకోవడంతోపాటు ఒత్తిడికి లోనవకుండా ఉండడం, ముఖ్యంగా మెదడుకు సంబంధించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మెదడుకు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు వెంటనే దగ్గరలో ఉన్న న్యూరాలజిస్టును సంప్రదించాలని సూచించారు. సరైన సమయంలో సమర్థవంతమైన వైద్యం అందించగలిగితే ప్రాణాలను కాపాడవచ్చన్నారు. సమావేశంలో అపోలో జూబ్లీహిల్స్ రేడియో న్యూరో ఇంటర్వెన్షన్ డాక్టర్ సురేశ్ గిరి గానీ, ఏవో డాక్టర్ నాగ సతీశ్, మార్కెటింగ్ మేనేజర్ బంగారి పవన్, అనుప్ రెడ్డి, షేక్ పాల్గొన్నారు.

ఆచార్య లక్ష్మణ చక్రవర్తికి సాహిత్య పురస్కారం ప్రదానం

కమాన్‌చౌరస్తా, జూలై 22 : స్థానిక భగత్ నగర్‌లోని భగవతి విద్యాసంస్థలో సమతా సాహితీ- కరీంనగర్ ఆధ్వర్యంలో 2023 సంవత్సరానికి గండ్ర హనుమంతరావు స్మారక సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ విమర్శకుడు, తెలంగాణ యూనివర్సిటీ ఆచార్యుడు ఆచార్య లక్ష్మణ చక్రవర్తికి ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, లక్ష్మణచక్రవర్తి సాహిత్య చరిత్ర పునర్నిర్మాణ కార్యక్రమాన్ని భుజానికి ఎత్తుకొని నూతన అంశాలు శోధిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పురస్కార ప్రదాత డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, గాజుల రవీందర్, డాక్టర్ తత్వాది ప్రమోద్ కుమార్, బీ రమణారావు, డా. కే రజిత, కె.ఎస్.అనంతాచార్య, కొత్త అనిల్ కుమార్, విలాసాగరం రవీందర్ మాట్లాడారు. ప్రముఖ కవులు పాల్గొన్నారు.

కన్యూమర్ ఫోరం ఆధ్వర్యంలో అవగాహన

కమాన్‌చౌరస్తా, జూలై 22 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాలలో తెలంగాణ కన్యూమర్ ఫోరం ఆధ్వర్యంలో వస్తువులు, ఉత్పత్తులు, ఆహారం, నీరు, తూనికలు, కల్తీ అంశాలపై వివరించారు. సమాజంలో జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఫోరం నాయకులు అంబు రాథోడ్, శ్రీకాంత్, పకడి జీవన్, అక్కి అనిల్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ చాంద్, జేరిపోతుల దివాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థుల ప్రకృతి పరిరక్షణ ర్యాలీ

కమాన్‌చౌరస్తా, జూలై 22 : జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో సోమవారం ప్రకృతి పరిరక్షణ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రకృతి పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలని, వాటిని రక్షించడానికి కుటుంబ సభ్యులకూ అవగాహన కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారమిత విద్యార్థినికి కలెక్టర్ అభినందన

వర్షిణిని అభినందిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా, జూలై 22 : పారమిత టెడ్-ఎడ్ క్లబ్‌కు చెందిన విద్యార్థిని కన్నం వర్షిణిని కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. వర్షిణి అక్టోబర్ 22 నుంచి 24 వరకు అమెరికాలోని అట్లాంటాలో జరుగబోయే టెడ్-నెక్స్ట్స్ సమావేశంలో అతిథిగా పాల్గొనసుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ అత్యుత్తమ కార్యక్రమానికి భారత దేశం తరపున కరీంనగర్ విద్యార్థిని ప్రాతినిధ్యం వహించడం జిల్లాకు, రాష్ట్రానికి ఎంతో గర్వించదగిన విషయమని తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు, డైరెక్టర్స్ వినోద్ రావు, హన్మంతరావు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కమాన్‌చౌరస్తా, జూలై 22: జిల్లా కేంద్ర